# ఫన్నింగ్ రేసు

*Mukkanti*

'ఛైర్' దొరికే విధము తెలియండీ!

'రోశయ్యగారు! రండి! రండి ఇక్కడ కూర్చోండి. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నుంచి రాష్ట్ర ఆర్థిక శాఖమంత్రి కొణిజేటి రోశయ్యకు ఆహ్వానం.

'అబ్బే! వద్దు లెండీ నేను ఇంకో చోట కూర్చుంటాను' --రోశయ్య జవాబు

'మీరు ఎక్కడయినా సర్దుకోగలరు లెండి' --- చంద్రబాబు నాయుడు విసురు.

'నిజమే! నేను ఎక్కడయినా సర్దుకోగలను. పెద్ద కుర్చీ మీద ఆశలేదు' --రోశయ్య మాట.

'మీకు పెద్ద కుర్చీ ఎలాగు దక్కదు లెండి' --- చంద్రబాబు నాయుడు పోటు.

'నాకు కుర్చీలాగే అలవాటు లేదు లెండీ' -- రోశయ్య 'హిస్టరీని మిళితం చేసి వేసిన వేటు'. ' ఇందులో తక్కువ తిన్నవారెవరూ లేరు' ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర రెడ్డి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులతో సహా పలువురు 'మినీ' స్టార్లు, ఎమ్మెల్యేలు హాజరైన బ్రేక్ ఫాస్ట్ జోక్ ఫాస్ట్ గా మారిన దృశ్యమిది!

అధికారానికి ఆదరణకు మారు పేరయిన కుర్చీయే లేకపోతే పాలిటిక్స్ లేవు!

పాలిటిక్స్ అంటే కుర్చీలాటే. అంటే మూజికల్ ఛైర్స్. కుర్చీ దొరకని వాడు కుంగిపోతాడు. కోరుకున్న కుర్చీ కోసం కోటి విద్యలు ప్రదర్శించే వారు కొందరయితే, దొరికిన కుర్చీతో అడ్జస్ట్ అయ్యేవారు మిగిలిన వారు. వెనకటికి కళా వెంకటరావు గురించి ఒక పత్రికలో రాస్తూ మొదటి స్థానం ఆయనకు రాదు. రెండవ స్థానం ఆయన ఒప్పుకోరు' అన్నది ఈ సందర్భంలో పేర్కొన తగింది.

కుర్చీ ప్రజాస్వామ్యానికైనా నియతృత్వానికైనా కామన్. రాజులు కూర్చుంటే సింహాసన మవుతుంది! మంత్రులు కూర్చుంటే కుర్చీ అవుతుంది అంతే తేడా!

కుర్చీ వ్యవహారం మర్యాదకు సంబంధించింది.

కూర్చుండ మీ ఇంట కురిచీలు లేవు నాకు
ప్రణయాంకమే సిద్ధపరుపనుంటి
అని కరుణశ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రి అన్నారంటే కుర్చీ ఎన్నో విషయాల్లో తన కంటూ ఒక స్థానం ఏర్పరచుకుంది!

కవిత్వం గురించి శ్రీశ్రీ ప్రబోధానికి కూడా' కుర్చీ' ఉపయోగపడింది.

కుర్చీలు విరిగిపోతే
కూర్చోడం మాననట్లు
మంచి రచనలనే కూర్చే శక్తి నశిస్తే
చేర్చదగు నొకింత చెత్త సిరిసిరి మువ్వా!
అన్నారు. కాబట్టి కుర్చీ దొరక్క పోయినా పెద్ద పీట కోసం తాపత్రయ పడే వాళ్ళు ఎంతో మంది ఉన్నారు.

అయితే మనిషి కూర్చోవడంతో సర్దుకుపోడు. ఎత్తైన కుర్చీ దొరికిచ్చుకోవాలని ప్రయత్నిస్తాడు. మృగరాజు సింహం కూడా కుర్చీ వ్యామోహం తోటే సింహాసనం కోసం ప్రయత్నిస్తుంది. సింహానికి, గ్రామ సింహానికి ఉన్న తేడాను అవి కూర్చునే ప్లేసును బట్టి చూసుకోవచ్చు.

ఏ సంస్థకయినా అధ్యక్షుడే గొప్పవాడని ఎందుకంటారు? అధ్యక్షుడిని ‘ఛైర్మన్’ అని ఎందుకంటారు?కుర్చీ గొప్పది కాబట్టే -






ఏర్ కండిషనర్ కొంటే ఈ రెండు విసినికర్రలూ ఫ్రీగా ఇచ్చారే!

